ఆంధ్రభూమి
ఆదివారం 4-7-1971

"సరస కవనాభిరామ" వేంకటరామ కవీంద్రుల కావ్య పరిశీలన

తెలుగుభూమి నాటినుండి నేటివరకు నుకపిం ద ప్రసిద్ధవుగాదిగంతవి శాంత యశోంచితయె యలరారుచున్నది మజిసావలయం- వలయేనమజి యన్న విధమున నుకవులచే తెలుగుభూమి శోభిలి నది తెలుగు భూమిదేకవులను వెలిగి నారు తెరముందు కొంగొత్త తెక్కగా మున వెలిగిన కవులుకొందరు తెరమరు గునఁ బెలివెలుగులు విరజిమ్మిన కవులు కొందరు వాఙ్మయ చరిత్రమువలచిన కవి శిఖామణులకంటె నది విన్నరించిన కవి వృషభులెందరో! గలరు వారనువాఙ్మయ చరిత్రములందు విశిష్ట గౌరవస్థానములను వందఁదగియున్నవారు వారిలోశ్రీ వేంకట రామశాస్త్రి గారొకరు వారిజీవిత విశేష ములు కవితావ్యవసాయాదులు వివరించుట ప్రకృతాశయము

నవాబాబాదునగరు మండలమునగరాగర కర్నూలు తాలూకాలో "నాలేరను" చిన్న గ్రామమున నొకపండిత వంశముండెను ఇప్పటికి నరువది వసంతముల నాటిమాట పుష్పోత్తమ వధానిబిచ్చమాంబయను పుణ్యాదంపతుల గర్భక్షి ముకాఫలముగ నొక సుకవి జన్మించెను అతఁడే వేంకట రామశాస్త్రి. తాతతండ్రుల కడ నధ్యయ నము జరిగింది పదహ్మిదివత్సరమ్ములు ప్రాయము నాటికి పదవాఙ్మయ ప్రమాణవారా వార పారిణుఁడాయెను ఆప్రాయమునందే నతనిని వాగ్దేవి వలచినది జలిచిలి కవిత లతో జగము మైమరచినది కొమకొమ రాడు కవితా విధానముగని తలిదండ్రులు తాతయు పొంగిపోయిరి సుగుణాలిరాముఁ డైన శ్రీరాముని జనన వృత్తాంతముతో కవిత్రయమ్మునందరిని మాత్ర నుమీమా నుమి మాన్వితక్షణ్ణజేసెను ఈవంశమే వండిత వంశము కొందరు కవులు-కొందరవధా నులు-కొందరాగమ నిష్ణాతులు-మరి కొం దరు జ్యోతిషాది శాస్త్రజ్ఞులు.

"నాటకాంతం హినాహిత్యం" అన్న యాలాపనము పూర్వాగతము ఒక కవి ఎంత పండితుఁడు-విశేషజ్ఞుఁడు. లోక శాస్త్ర కావ్యజ్ఞుడు ప్రతిభా శేముషీత్వాది గుణ గరిష్ఠుఁడైనప్పటికి యొక సఫల నాటకము వ్రాయలేదు కవి కాలమున నాటకములకు విశేషాదరణముండెను గా బోలు అందుకే సాహిత్యకృషియందు నాట కముల సంఖ్య ఎక్కువగనున్నది. తన జీవితమంతయు కావ్యరచనా వ్యవసాయ ముతో నిరంతర పురాణ పఠనకృత శ్రోతృపుట్టాల విప్రజీయుచు గమికర్మీ క్షత గద్యాలాద్యనేకి యాన్నాఁడె విరా జిల్లినాఁడు

ఈతనికి మండలమున నేటికిని చెరగని కీర్తి నిలిచి యున్నది గ్రంథములు-ముది తములు

(1) శ్రీరామ జననము (2) కౌసల్యా పరిణయము (3) జానకి పరిణయము (చిన్న నాటకము) (4) రుక్మాంగద చరి తము (5) వీరనారాయణ పూజామహిమ (6) పిష్టేశ్వర స్థవము (7) పరకాల

ఇరివెంటి వెంకటరమణ

విజయము (8) యమకతారావళి (9) సత్యనారాయణ పూజా కథ (10) సత్య నారాయణ కథ అముదితములు.

(1) శివానందలహరి (2) పువ్వుబాణ విలాసము (3) జానకి పరిణయము (పూర్వ రామాయణము)

తొలుఁదొల్త కవి రామచరితమున నటనట కొన్ని మచ్చుమలను నాటకము లుగా రూపొందించుకొన్నాడు చివరి దగు జానకి పరిణయమున రామాయణము పూర్వ మంతయు నున్నది నాటక రచన మున ఈ కవి యందొక విశేషముఁగలదు ప్రతి నాటకము నంతమున కీరనము లున్నవి పాఠకులకుఁ గాక వందితులకు భక్తి మందితులకు మోదము నందించును ప్రతి నాటకమ్మును మోదాంతమె 'మంగళ మహాశ్రీ' వృతముతో నంతమగును

శ్రీరామ జననము

అయోధ్యలో అంక వంధమున నలరారు చున్నది. దృశ్యకావ్య లక్షణములన్నియు బాటింపఁబడినవి. నాంధ్యాదులుఁ గలవు క్రోధాద్భుత మను ప్రస్తావనాంగమున పాత్ర ప్రవేశించినది సంస్కృత మర్యాదాను సారముగా ఋతువర్ణన జరిగి నది

గీ॥ ఘన వలాక ప్రకాండములను హరించు
ధాత్రితాపలు హర్షంబు నంది చెలఁగ
లలి వసవియ నికరస్తుతలు రహింప
శారి దార్యున వరలె వసంతుఁడదిగో.

ఇది వసంత ఋతు వర్ణనము శారి వలె నున్నాడట వసంతుడు. వర్ణనము వధూరమైనది వసంతోద్భారణముతో వసంతుడను నటుడు తన మిత్రుఁడగు జయంతుతో ప్రవేశించును కవి అపుత్రస్య గతిర్నాస్తి' యని బాధపడు దశరథునికి నుతులులేని యవసరమను పురస్కరించు కొని తనయుని గూర్చి

సీ॥ అనుపమానంద రత్నాకరఁబున కెంచ
నాత్మజాతుఁడు శుభాంశుసముఁడు
పున్నామ నరక భూమీధరమునకు
పుత్రుఁడుఁ దెలవ దంబోధిసముఁడు
కమనీయతర వంశికాసారమునకెన్న
దనయుఁడు పాండురవనజ నముఁడు
మనమనో దుఃఖాంధకారంబునకు
నంద నుండు యౌజింవ మార్తాండ సముఁడు

గీ॥ భూరి సౌభాగ్య రుచిర కాంతార మునకు
చింత సేయగ నతుడు వసంత సముఁడు
పుడమి యే భాగ్యమైనను పుత్ర భాగ్యమునకు
నెన్న శతాంశముఁ బోలఁ గలదే!

ఈపుత్ర భాగ్యమును గూర్చి కవి మరొక్కచో "రుక్మాంగదచరిత్రము"నను వానినాడు. (నిర్వాసందాంబు..... యింతునకట) సముద్రము చందుని గన్నంతనే పెక్కి నతివేలముగ నుప్పొం గును అది యానందసమయము ఆనంద మను నంద్రమునకు తనూజాతుడు వందుడట భూధరమునకు వజ్రాయుధ మునకాగర్భ శత్రుత్వమున్నది. పున్నామ నాటకమను భూధరమునకు పుత్రుడు దం భోధియట. కాసారమునకు కంజములు శోభాకరములు. వంశమునకు దీపకుఁడు పుత్రుడు. అందుకు వంశమును కాసార ముతోడను. పుత్రుని పాండుర వనజము తోడను, బోల్చుట శ్లాఘనీయము వనజ మునకు పాండురత్వము విశేషము అమ లినత్వమున కుదాహరణము 'తెల్లందనము కల్మషహీనత్వమునకు, మహామహిమను నకుఁ బ్రతీక అందుచే వనజమును "బాండుర వనజమగ" మార్చుట దానిని కులదీపకుఁడగు నుపుత్రునికి బోల్చుట నెన్నందగినదినది. కన్నబిడ్డడున్న వానిని జూచుకొనుచు నెంతటి దుఃఖమునైనను, ప్రతి తలిదండ్రులు మరతురు. దుఃఖ మును తమముతో బోల్చుట కవి నమయ నిద్దము దానిననుసరించి తమ ముని దుఃఖమును) విచ రజేయుటకు(పుత్రుని) సూర్యుని చెప్పుట తగినదే ఇటి రచనము రాజశేఖర చరిత్రమున నున్నది

సంభాషణము(గూడ పద్యములతో నడ పుట గమనార్హమైన విషయము వరుసగా సీస పద్యము నెనిమిది పెద్ద వాదములుగా చెప్పి తదుపరి రెండు గీతములు చెప్పు కొన్నాడు దశరథుడు యుద్ధమునకు వెళ్ళ నుద్యోగించినాడు కైకేయి వెంట వతున్నన్నది అతడు ఎలదన్నాడు ఆమె యింటనుండ వాను పదదన్నది అప్పుడు వారి సరస సంభాషణ మిటున్నది.

దశ:- నవ్య మనోజ్ఞ పీఠా రవంబులు గావు
దారుణ గజబృంహితములు గాని
కైకేయి:- నవ్య మనోజ్ఞ పీఠా రవం బులె యగుఁ
బత చెంత దంతి బృంహితములైన
దశ:- శ్రావ్య మృదంగ భాన్యన్నాద ములె గావు
భటులతురంగ హేవలను గాని
కై:- శ్రావ్య మృదంగ భాన్యన్నాద ములె యగు
హృదయేశు కడ హయహేషలైన
దశ:- లాలిత మధుర రాగాలాపములు గావు
తత భీష్మ సింహ నాదములు గాని
కై:- లాలిత మధుర రాగాలాపములె యగు
రవ మ్రోల సింహనాదంబులైన
దశ:- సరిగమ పధని నుస్వర రవం బులు గావు
భయద సేనా మహోర్భటులు గాని
కైకే - సరిగమ పధని నుస్వర రవం బులె యగు
ప్రియ పొంత సైన్యార్భటియనునైన
దశ:- గీ॥ కలత శృంగార గాన రంగంబు గాదు
కడు భయంకర సమర రంగంబుగాని
కై:- కలిత శృంగార గాన రంగంబె యగును
కాంతు నరనను సమర రంగంబునైన
దశ:- గీ॥ వనిత నీవేడ నా వెంట వచ్చుటేడ
వలదు వలదింక వీడుమీ కాంచితంబు
కై:- ఉర్విపరః యింట నేనేడ యుండుటేడ
మనవి యాలించి నన్ను బ్రేమఁగొని పొందు (శ్రీ జ)

శ్రీకృష్ణుని యందు సత్య కెట్టి యధికా రము గలదో, దశరథుని యందు కైకేయి కట్టి యధికారము గలదు. ఆమె దశ రథున కిచ్చిన సమాధానములే యామె యెటువంటిదో తెలిసి పోవును దశరథుఁ డాయమకుఁ జెప్పిన మాటలు నిక్కము లైనవి అవి వనితా సహజములు నాడు నత్య నరకానురునితో నగు సమరమున కృష్ణునకుఁ జేసిన సాయమనన్నైనది. కైకేయి ప్రాణవిభుని ప్రాణములనుఁగాపా డినది ఉద్దామ సంగ్రామవ్యగ్రుడైనాడు దశరథుఁడు అప్పుడు రథపు చీల పోయి నది. రథమపుడు నేల కూల వలసినదే కాని తన కిదివరకున్న వరమును బర న్కరించుకొని రథమునకు చీల స్థాన మున తన చిన్న వేలు జెట్టినది. అది వజ్ర సంకాశమై వల్లభుని గాచినది మన్న నలు లలించినవి. అందుచే దశరథుఁడామె యెడల యంత గౌరవము-ప్రేమ గల్గి తుదకు రామునడవులకు బంపునప్పుడును మాట దీయలేక పోయినాడు

నాటక మందలి శైలి నుప్రసన్నముగా నున్నది రంగమున ప్రదర్శన యోగ్యమై యున్నది. దీనితో బాటు కవి యానం దోప దేశమునుఁగూడ జేసినాడు

తలిదండ్రులు భువిపై వెలసిన దేవ తలు. ఇందలి యజ్ఞ దత్తుని పాత్ర యీ నూ కి చుట్టుగనే పరిభ్రమించి, చివరికి తలిదండ్రుల సేవలోనేఅంతిమ వాయ్వాల లనంత విశ్వ విలీనములైనవి.

కం॥ 'తలిదండ్రుల కంటెనుఁజిం
తిల దైనము వేరులేదు: నిత్యము శ కిన్

దలిదండ్రుల సేవించిన
నలరగ బాడందు నైహికా
ముష్మికములి'

'వీర శృంగారాన్యతరఁబు' నను దశ రూప కోక్త్యనుసారమిందు వీర మంగిగా, శృంగారము తదంగముగా పోషింప బడినవి. ఋష్యశృంగ వృత్తాంత మున శృంగార రసము సర్వధా విన్య సింపఁ బడినది అతడు రోమపాదుఁడు బంపిన 'కళావతి'— మధురవాణి' యను వేశ్యలంజూచి 'వారును మునులను కొని' వారుదెచ్చిన మధుర పదార్థములఁదినుచు నన్న మాట లాతని మమాయికతను దెల్పుచు నా చర్యలు నతి హాస్య భరిత

(మిగతా రెవ పేజీలో)

ఇదీ నేటి బతుకు!

యెల్దండ రఘుమారెడ్డి

ఆ పూరికో దండ కట్టి లచ్చిని నంక లేసుకోని తల్సుక తల్సుక ఏడ్సుకుంట తనపూరుకు పోయింది. దిక్కులేని పుటక పుట్టగూడదు.

* * *

ముత్తక్క రామయశెట్టి శాంటకాడ పూడిగం చేసేది దాని మొగడుసోమయ్య నేమో సంచులు మొయ్య జేతముండేది మంచి తెలివిగల్లోడు ఇంత సాతం నమ్మకంసంపాయించుకున్నోడు. పొద్దెకిరు నవ్వట్నించి పిల్లలు దినేర్రాదాంక పూకనంచులు మోసి మోసి అలిసి పొయ్యేది. అంత సేసినా ఆశెట్టి గుర్తు పట్టెబోడుకాడు. గల్లడబ్బుకాడ కూల పడి సిల్లె రెంచుకునుకమే సరిపోయేది. ఆయన సేసే బేపారమంతా దొంగ బేపారమే అమ్మే దంతా కల్తిసొమ్మే ఎట సేల్దెక్కోసినేకింతక మామూలి కట్నం అందిస్తుంటడు. దొంగమాలు పట్టవర్తతాన్లల్ల నర్పంచితోని పైరవీలు చేయించి ఇడిపించుకోవడం నీటికెల మీద పని అయ్యింది పూళ్ళపున్నవాళ్ళలో ఈ పెద్ద రామయశెట్టే పెద్దసావుకారి. లాభాలకు అంతే వుండదు. బొంబాయి మద్రాసుల దాక బేరం సాగిస్తున్నడు.

ఓరోడు అముదాలలసిస్తాలు లారికినింపి బొంబాయికి పంపిండు. ఎంట సోమ య్యనుకూడ తోలించిండు. లారి రొండు రోజులు గడిసేటలకు బొంబాయి పోలి పెర్లకు పోయింది. అప్పుడు న్నాత మూడో జాము. కుండపోత వాన కురిసింది. గాలి జోరెక్కువయ్యింది. లారి కిందంగ గిలల మట్టం నీళ్ళు పొర్లుక పోయినయి. డిలేవరు లారి ఆపేసిండు. ఓ రొండు గంటలకు కాసవాన ఎలిసింది లారి మళ్ళ పోసటింది. తెల్లారి పొద్దెక్కేటటకు లచ్చిని ముందటికి తెచ్చేటలకు అందుకోని ఆవురుమని ఏడ్సుతుంటె ఎసొంటి పనిషి జైనా మనసుకరిగి కారిపోయింది కడుపు సొసికొన్నగ శెటిని సావిసు దుమ్మెతి పోసింది పూరి పద్దమనుషులను పూ... కె.....తట్టింది ఇంతకంటెక్కువ నేమి సేస్తది పాపం! రెక్కలిరిసేయబడ్డ బురుకపిట్టె బోయోని ముందల ఎంత ఎగిరిపడితేమయితది ఇది చూస్తే ఇంకె పిట్టయిన ఆ సాయి కొచ్చేనా? నర్పంచి వినిపించుకోలేదు ముత్తక్క తల్లి ఇంకెత సేపని ఆ పూళ్ళ వుంటది నేతుల సొమ్ముపోయినంక ఎంజేసం:

ఆ పూరికో దండ కట్టి లచ్చిని నంక లేసుకోని తల్సుక తల్సుక ఏడ్సుకుంట తనపూరుకు పోయింది. దిక్కులేని పుటక పుట్టగూడదు.

* * *

ముత్తక్క రామయశెట్టి శాంటకాడ పూడిగం చేసేది దాని మొగడుసోమయ్య నేమో సంచులు మొయ్య జేతముండేది మంచి తెలివిగల్లోడు ఇంత సాతం నమ్మకంసంపాయించుకున్నోడు. పొద్దెకిరు నవ్వట్నించి పిల్లలు దినేర్రాదాంక పూకనంచులు మోసి మోసి అలిసి పొయ్యేది. అంత సేసినా ఆశెట్టి గుర్తు పట్టెబోడుకాడు. గల్లడబ్బుకాడ కూల పడి సిల్లె రెంచుకునుకమే సరిపోయేది. ఆయన సేసే బేపారమంతా దొంగ బేపారమే అమ్మే దంతా కల్తిసొమ్మే ఎట సేల్దెక్కోసినేకింతక మామూలి కట్నం అందిస్తుంటడు. దొంగమాలు పట్టవర్తతాన్లల్ల నర్పంచితోని పైరవీలు చేయించి ఇడిపించుకోవడం నీటికెల మీద పని అయ్యింది పూళ్ళపున్నవాళ్ళలో ఈ పెద్ద రామయశెట్టే పెద్దసావుకారి. లాభాలకు అంతే వుండదు. బొంబాయి మద్రాసుల దాక బేరం సాగిస్తున్నడు.

ఓరోడు అముదాలలసిస్తాలు లారికినింపి బొంబాయికి పంపిండు. ఎంట సోమ య్యనుకూడ తోలించిండు. లారి రొండు రోజులు గడిసేటలకు బొంబాయి పోలి పెర్లకు పోయింది. అప్పుడు న్నాత మూడో జాము. కుండపోత వాన కురిసింది. గాలి జోరెక్కువయ్యింది. లారి కిందంగ గిలల మట్టం నీళ్ళు పొర్లుక పోయినయి. డిలేవరు లారి ఆపేసిండు. ఓ రొండు గంటలకు కాసవాన ఎలిసింది లారి మళ్ళ పోసటింది. తెల్లారి పొద్దెక్కేటటకు

బొంబాయి సేరుకునేది వుంద అందుకే లారి జోరుగ పోతుంటె ఓఊరు ముందిలి గిల్లవూసి నడాకు పక్కనున్న గంతల బోల్లవడది ఆ గంతనిండనీళ్ళేవున్నయి అక్కడికక్కడనే సోమయ్య పాణం బొయ్యింది డిలేవరుకు గట్టి దెబ్బలే గిలినయి. ఇంత దొంగక్క ఏలకు పోలీసుల రానే వచ్చిండు రానుకునేది రానుకోని సేసేది సేయ వట్టిండు.

ఈ సంగత సోమయశెట్టి తెలువ గనే కాళ్ళు వొణికిపోయినయి వాన దనుకున్న లాభం పెట్టబడితోనే మునిగి పొయిందన సిరాలవడ్డడు మొగడు సచ్చిండని తెలువగానే ముత్తక్క మెత్త కుంట శెటికాళ్ళ పీట వద్దది కాని శెట్టి సోమయ్య శావునంతగా వట్టించుకోలేదు. "నేను మునిగిడనో...నేను మునిగతిలో" అన్నదే సింత అన్నం తుంటికూడ పెయ్యికి వోటుతలేదు ఈచెక్కరు నుట్టు కొన్నప్పట్నించి కొన్నాళ్ళ తిరుగుళ్ళకు బాగానే కిర్చయ్యింది ఉద్యోగిది ఇంత పోతే పూరంతా వాడైనంటదు లేనోనిది పోతే లెక్క కెరాదు

నూసనూసని ఓనెంగడిసింది శెటి ధరలు బాగానే పెంచిండు పోయిన సప్తం "ధర్రీ"దేనకోబాల్నసే తొందర ఎక్కు వయ్యింది ఎంతోమంది సెప్పంగసెప్పంగ మొగనిసేర ముత్తక్కకు నెలకో పది రూపాయలు ఇచ్చేటటుకట్టడిసేసిండు శెట్టి ఎంతసే స్తెవిమి ఫలం! "సెటంతమొగడే పొయ్యిండు తువది రూపాయలకొచ్చిందా పీకులాట? ఆశెట్టదయ" అనుకొని ముత్తక్క ఆశెట్టి కాంటకాన్నే పూడిగం సేసింది

ముత్తక్క సిన్నకుటముల్ల పుట్టినా గుణం పెద్దదే అనలు నీతినిజాయితీలు సిన్నకలాల్లనే ఇంకా మిగిలివున్నయి. ఉత్తగనే కూసోనితిందామనుకునేదికాదు మాటంటేగానీ మాటోసేగానీ పడేది మాత్రగాదు. మొదటినుంచి తనవనే మో తనదిగానీ ఎల్లిమీద పుల్లపడేకోళ్ళ వినేది గాదు కులమొళ్ళంతా మెచ్చినోడు "ఆ ముత్తక్కనునూసి ఇంతసిగ్గు దెచ్చుకో రాదుండే"అంటూ అయింటి ఈయింటి ముసలవ్వలు వొయినువిల్లలను కసిరిసుం డేది

దనర పండుగనాడు రామయ్యశెట్టి ముత్తక్కను పిలిసి "ఈ సీరెగట్టుకోవే ముతెం...కాన బాగుంటది". అన్నాడు "ముతెం"అన్నమాట వినంగనే ముత్తక్క కెటనో అనిపించింది

"అమ్మో...నాకేంజేసుకోను సావుకారి ఇంతపెద్దసీరె-దొర్సానమ్మలు గట్టేది— ఏదో ఇట్టనే బతకని స్తేసాలు"

"దొర్సానమ్మలేమి ఎక్కువా...? ఇది కట్టితనే నీవుకూడ దొర్సానమ్మవైతవు. కట్టుకో...కట్టుకో...శెట్టి అందియ్య వొయ్యిండు. భయపడుతు ముత్తక్క "వద్దొద్దు సావుకారి" అంటూ ఎంటనే ఇంటికెళ్ళి పోయింది. ఎన్నడులేంది సావుకారి ఎట్లనో మాటాడ వెతే నని సింతసేసింది బుగులు నొచ్చి నట అయ్యింది దొంగతనంసేసిన దానోలె బెదురుతుంది. పండుగనాడు పొద్దున్నే శెట్టి వటుసీరె కొత్తదైతె వానన ఇచ్చి పండుగకు సేయించిన గారలు బట్టలన్నిపండించిండు వాటిని నూడంగనే ముత్తక్కకు పెయ్యింత తెళుపొరినట్టయ్యింది అప్పుడే వొచ్చిన కందరమ్మలక్కలు అవినూసి ఆనుమానపోయి గిరుక్కున నవ్వి పోయిండ్రు ముత్తక్కకందవొంటి బొట బొట నీళ్లు దుంకినయి పట్టరానంత కోప మొచ్చింది " ఇవ్వేముండాకొడుకు పం పిండు...వానిబతుకుగాల.. నన్నేంబతుక నిస్తాడా లెదా...వానింట్ల వీనిగెల్ల... కొందవో...వానిమనను కెటనుకున్నాడో నాయింటిముందలికి మళ్ళొస్తే మన్ను వోస్తా...కొంచవో—పో...పో" కసి కొద్దిగ నాలుగు బాదించేటలకు తెచ్చిన మనిషి మొగమంత సేసుకొని" అయినకు నీకు ఏమిందో నాకెట్ట తెలుసది మద్దెన నాకెందుకీ ఇట్టు" అంటూ నర్పన ఎళ్లి పోయిండు శెట్టికి సిప్పిండో

అప్పుడే ఆడాడ గుసగుసలు మొద లయ్యాయి అనలు మొగడులేని ముత్త క్కను నూసే మందికి ఆలుసయ్యింది. అనలు మొగడిక్కులేని ఆడదానిలటుకు ముత్తగనేపదిమందిల పల్చగయుకదిగదా అత్తక్కఅంటే కొందరికంటికి పాప మయ్యింది ఇంకోందరికి నోటికి వద్దె మయ్యింది తలిసినోళ్ళకు మాత్రం ఇంకా బుద్ధిమంతురాలే

పండుగనాటినుంచి శెట్టి కాంటకాడ కాడ పనిసాలించిండి అక్కడి దిక్కు నూసే వాటు తానిపుత 'బదులా' సెతి మీద బదువయ్యింది పనులగాసే దుడ్లెలు ముతక్కను నూననప్పుడల్ల శెతి మీదనో... దూడమీదనో పెట్టి"నామత్తం రాయే" అంటూ నవ్వుకుంటుంటే ముత్త క్కకు నత్తమనిపించింది ఉత్తగైన తలె తోక ఆరుగాల్లంటేకూడా పనుసొప్పు లేదు

రామయశెట్టి పెండ్లంచ్చి ఆప్పటికి మూడేండ్లయ్యింది రొండో సంబంధానికి ఇయ్యాల్నంటే ఎందరికి బుద్ధిపుట్టదిగ టీసోరపిలను కొనుక్కొచ్చుకోని సేనుకుంటే యాడాదికందనే కొంపముంచి మళ్ళసూడ కుంట పొయ్యింది బేపారమైతే బాగా సాగింది ఇంక పెండ్లి పొద్దనుకున్నాడు.

(మిగతా రెవ పేజీలో)

మీకు ఏ కారణము వల్ల తల నొప్పి వచ్చినా అది ఒకే ఒక సారిడన్ తో మటుమాయమై పోతుంది

ఒకే ఒక సారిడన్ నొప్పివి త్వరగా పోగొట్టుతుంది. ఇంతేగాక, అందులో వున్న ప్రత్యేక పదార్థముల వలన సారిడన్ తల నొప్పి, ఒంటి నొప్పి లేకపళ్ల నొప్పిలోబాటు కలిగే భారమును పోగొట్టును మరియు మీకు హాయి నవోత్సాహములను కలిగించును. అదే సారిడన్ ప్రత్యేకత!

సారిడన్ 'రోష్'



'రోష్' చిత్రమాలి

అద్భుతమైన రుచి
ఒక లక్షణమైతే

బలవర్ధకమైన పోషకత్వం మరొక శ్రేష్టమైన లక్షణం

ఆహా! కరకరలాడిస్తూ తినటం పోషణ పొందటం ఎంత బాగుంటుంది! పార్లే గ్లూకో బిస్కట్లలో పాలు, గోధుమ పంచదారలోని సారం, అత్యధికంగా ప్రోటీన్లు, విటమిన్లూ కూడా ఉన్నాయి.

పార్లే గ్లూకో బిస్కట్లు
ప్రత్యేకించి పిల్లలకు ఎంతో మంచివి

భారతదేశంలో అత్యధికమైన అమ్మకం కలిగిన బిస్కట్లు

నడిపి కవనాభిరామ-వేంకటరామ "కవీంద్ర-కావ్య పరిశీలన"

(శివ పేజీ తరువాయి)

ముల్లె చూపరుల చూడ్కులఁ బొక్కుం జేయును

సీ॥ ఏ తూరుహంజులవీ ఫలంబులుఁగడు
మధురంబు గలిగి సమ్మదముగూర్చి
వీవృక్షముల నార లీవల్కలమ్ములు
అత్యంత మృదువులై యందమొందె
ఏవనాంతరమున నింపుగాఁదొరకెఁబొ
ల్పగనయెడు తులసి పూసలవ్వి
ఏమహాత్ముడు మీకు నిచ్చెను సౌరభ
దావళ్యమిలఁగల్గు నీవిభూత

గీ॥ ఏగురువునాద్ద నేర్చిఁతిరే మనోహ
రస్వరంబున గ్రాలు నీలలితవేద
మెటి తపమాచరింపగా నిటివలద
కొమ్ములరమున మీకుఁజేకురె భళిరఁ
బారుతెచ్చినవి "లడ్డుల"వంటి గుండ్రి

నివ యుఁడును అడవి నింతవ రకు వాడు దిన్నని మధుర ఫలములు కృత కములైననివి కడు మధురములగానున్న వట వాడు గోతితో బడఁబోవుచున్నాడు కనుకే నిటను వించినది వానికొక్క లె కమున్నది వానికిదనెత్రిసన్నది పిరికి రెండు కమ్ములన్నవి అవి కొటవచ్చి నటుగ నరమునన్నవి అని కుచము లని-వారు స్త్రీనీ యాశుద్ధ బ్రహ్మచారి యెదుంగడు వాడవ్వారికి లొంగిపోనటకు గారణమున్నది కొంత విధిలాసము కొంతవానికిపితృవ్యము-మహామహిమగలయ నున్నది వాడు పితృవ్యధారకుఁడు వాని పితృతికి సౌగంధ్యములేదు పీరు నేఁటి పొదరుకంటి మేలబూతల బూసికొన్నారు అని కమ్మవలపు లినుచున్నవి మన మొకరివైపు లొంగుట కెదిర వానియందు విశేషముండవలెను శుద్ధాలోకుఁడైనవాడు "లింగభేదమెయెరుఁగలేనిసితి యుండుం దని కిన్నన్య వైవధ్యమెట్లు తెలియఁజాలను. యజ్ఞదత్తుని వృత్తాంతమున కరుణ రసము వెల్లివిరియుచున్నది. వృద్ధుల శోకము ప్రతియెడందను నార్ద్రమొనరించు చున్నది.

ఉ॥ తోయముదెత్తు నేననుచు దుష్టమృగం
బులు గ్రూర రాక్షసుల్
వాయక సంచరించు వనిఁబట్టి
కుమారుడు వొంటిపోయెరా
వాయి సమీపమందునఁ దటాకము
లేదొ మరెంత దూరమున్
బోయెనొ యింక నెటిచేత
బొందగనుండెనొ మిందునక్కటా

'ఒకడొక యిదవికి గాని మరెవ్వటికి గైనబోయినఁ దెలంగాణమున పట్టి'యను ఎద ప్రయోగముఁజేతురు నచ్చునో, రాదో, యను యనుమానమున కొట్టు మిట్టాడును, తమ శేష జీవితమున కాలం బనుదు అ ఘలగు తమకు 'నయనము' వంటి వాఁడగు తనయుఁడపే పోయి నెంతకు రాకపోగా దుఃఖావిలరై 'వనిఁ బట్టి' పోయి రాలేదింకా యని ప్రలాపించుచు' గనగైనద

ఈ విధముగ నీ నాటకము మధురమై ఆరాధించున్నది రామ లక్ష్మణ భరత శత్రుఘ్న జననము- నామకరణ మహాత్మ్యాదులతో నాటకము శుభాంత మగును.

క॥ నారిత సగ్గొ అబ్ధి సుధా
కరపంకిట రావసరసకవి రచితత్రీ
కర 'రామ జననీ యి
శ్వర యిందుఁడుత శశాంక వన
జా పమగస్

'కౌసల్యా పరిణయము'

ఇదియు నైదంకము గల్గి యొప్పి చున్నది పరిణయ వేళ మధురము గాన శృంగారస ప్రధానముగా నాంది పద్యము (శ్రీవిష్ణుమూర్తి) స్తుతితోడ ప్రారంభమైనది రసికుల హృదయము లలరుగాఁజేయ రచనయిది

ఉ॥ వల్లవ పల్లవాధరల వంటుగ బుల్బులు
వెన ముదిలం
చుట్టము నందలించి ముద వొందుచు
దగ్గరి కంచుకంబులన్
మెలనవిప్పి సారెకు దమింగడు చేతుల
బట్టి నొక్కుచుం
బెలుగ నవ్వు కృష్ణపతివేల దయా
మత మిమ్ము బ్రోచుతన్

ప్రబంధోచితములైన వర్ణనములిందు కొల్లలుగా నున్నవి. శృంగారమే యిందధికముగా నున్నటు లగపడును అయిన పీఠమునకు ప్రాధాన్యము లేదని యన లేము.

సారణుడు లంకా పురమును వర్ణించిన తీరు మనోహరమైనది.

సీ॥ చంద్రకాంతో పలాంచన్ని
శాంతంబులు
కలిత నినుల తరంగములగాగ
తపనియదుటర నితర్ధకాసిచయ బు
విమల బాష్పత్పుటినములు గాగ
లావణ్య లలిత విలాసినీ నివహంబు
లసమాన విదుమ లతలుగాగ
సమదవారణవితం సృపకాండంబుల
వితత పహీధర వితతగాగ

గీ॥ వినుత శృంగార తరతురంగని
కరంబు
ప్రస్ఫురదివ్య రత్నవారమల గాగ
ప్రబల సంపదకు నాకరంబనగుచు
కదలి పడుపునఁ దనరులంకాపురంబు
లంకాపురిని చంద్రమనుకొని దలచు

చున్నాడు అందుకు దాహ్యాతుల-పొల కలు(అవలెను చంద్రకాంతోపలాం చన్ని శాంతంబులను-తరంగములన్నాడు తపని యవితర్దికా నిచయము-పుటినపితా నము. లావణ్య లలిత విలాసినీ జనము-విదుమ లతలు మదగజ రాజములు-పహీధరములు. తురంగముల - రత్న ములు యింకెమున్నది పరొక సంద్రము రూపు దిద్దుకొన్నది

వరుసలదీరిన చంద్రకాంత శిలల నిర్మించిన యిందులను-క్రమక్రమమునఁ బైకొను తరంగములనుట తగును. పుటిన ములను-విశ్రాంతి స్థానములు. వితర్దికలను-విశ్రాంతి స్థానములు-వీని పొలికల దగ్గరిది విలాసినీ పద్మప్రయోగ మీ పాద మునకు తగినది.

విలాసినులను విలాస్యముచేయు విద్రు మలతలగాబోల్చుట హృదయంగమ మయి నది. మహోన్నతములై చెనుగొండలో యన నలరాల్లన కందలాడు మదేభములను పహీధరములనుట పథురమైనది

భరి భార్యకు ముఖ్యమైనది పతి తోడదే నభిదిలోకము మందోదరి రావ ణునితో బల్కిన పల్కులాలోకము త్రిముల వంటివి.

నీ నహ భర్మిజీవిలోచన చకోరంబుల కాత్మనాథుండు నీహారకరుఁడు పాణిగృహీతల వనవంతకమునకెక్క జీవితవిభుడు రాజవహితుఁడు దారాతి మాత్ర శృంగార కాననమున కారయ నిజమనోహరుఁడు మధుడు జాయామనన్మయి జలధరంబు కెంచ బ్రాణవల్లభుడు ప్రభంజనుఁడు

పద్యమందల ప్రతిపదమును నర్థవంత మయినదే భావమునకు బంధుర పద ప్రయోగమునకు పతివాడు తగయావ వలసినదె చకోరములు-నీహారకరుఁడు. చంకములు-రాజీవహితుఁడు శృంగారకాన నము-మధుడు జలధరము-ప్రభంజనము మనోరథము-ప్రతిధిరాంహుడు ఈ వానికిగల సంబంధము నిర్వచనీయమైనది

కౌశల్య నీలసౌందర్యము నభివర్ణించుతరి కవి ప్రకటి ముదటించుచున్నది. సరళ త్వమును మధ్యాణత్వమును మేళవించి చదు వరులను శోతలను "శిర హృదయు లరు"గా చేయుచున్నది

గీ॥ పదతి యీరువులందె రంభా పకాశ
వలిప మిళమందె చంద్రరేఖాకృ
తియము
నీతి కనులందె హంజీ మహితవిలాస
పజల తనువందె చిత్రరేఖాకృతియు"

గీతలుచిన పదములు గనునిలచఁ దగినవి అమ సౌందర్యమును గూర్చి పరిచయము 'నూరుపులు' రంభలందివి (అనఁటులు మిళము చంద్రరేఖ వంటిది (చందురిరేఖ) కనులు హరిణీ విలోచన ముల వంటివి లేదులు) తనువు చిత రేఖ మాత్రమని (చిత్రమగు రేఖ మాదిరి సూక్ష్మము) చెప్పినాడు. ఇటు చెప్పుటలో ననన్య జగదేక లావణ్యలగు నవ్వరో స్త్రీలను గూర్చి తడవినాడు 'పదతి యీరు వులు రంభలనుటలోకి. ది పదతి యీరువు లందె రంభా ప్రకాశమనుటలో నొకకవితా రచనాశీలియగు వాని యొక మేలు-ఒక సొలపుదేట మరిసినది అన్నిపాద ములను నట్టులే వెలుగుచున్నవి

అటవట చక్కని నీత్యుపదేశములను గూడ చేసియున్నాడు మచ్చునకొకటి

చంచిశ విహీనునిసి యతని వేడుఱువాని
వధూ సమేతునిన్
గృశుని నిరావరాధకుని నిర్దురజెందిన
వాని భీతునిన్
విశసన మాచరించుట— మహా కిలు
వంబు"...

అని బోధిసాడు

ఏవం విధముగా నీ నాటకమునుహృద యంగమమై యలరారుచున్నది అన్ని నాటకములమాదిరి యిదియు "మంగళ మహాశ్రీ" వృత్తంబుతో సంతమగు చున్నది

(ఇంకావుంది)

ఇదీ నేటి బతుకు

(శివ పేజీ తరువాయి)

కానినూసిన అడిదాన్నం నూసిపొర్యలేదు మూన్నెల్లకిందనే పెండ్లికానున్న మున్నూ రాళ్ళపిల్ల కెట్టిపాపానికెమందుతాగిపర్దంగ నచ్చింది పూళ్ళమంది దావున తిట్టుకో వల్సిందే... పెద్ద సావుకారిగదా...ఎనుక ముందాడాడు,

మరోనాడు పిల్లలదినే నా తి కాడ రామయకెట్టి ముత్తక్క ఇంటికొచ్చి "ఏందె ముత్తెం...వొ నలేవెందుకో... నీ కొచ్చేతిమన్న కొంచపోసీకె రావొద్దా?" అంటూ మాటాడుతున్నప్పుడు ఒకాడు మూలన లైటుతంబంకాడ కోలాటమేస్తున్న వనులకాడి పోరలంతకనిపెట్టి గునగునలు పెట్టిండు. ముత్తక్కకు అరికాళ్ళమంట పుట్టింది నోటికొచ్చినట్లు తిట్టవడికె నోరు మూసుకొని కెట్టివొయ్యిండు. ఇంటివక్క అమ్మలక్కలువొచ్చి "వానికి నీవునుడు ముట్టా...మళ్ళీదినానికి కొట్టుకపోనూ..." అని తిట్టిఎడ్సుతున్న ముత్తక్కను వూరుకుంచిండు. "ఏపాప మెడుగనిదాన్ని అఅయిమరిది అనేమాటలకు మొగంనూపాల్నంటే భయమేస్తది.ఇంకబ్రతుకకూడదు అని కొంగు పిలుకొని ఏడ్సుతుంటే" "ఏందే పిచ్చిదానవూ...విన్నూ ఏలెత్తి నూపెట్టాల్ల ఎవరే...మన మందిల నీకంటె బుద్ధిగలది ఇంకేవతే...వూకో" అని ఓదార్చి అమ్మలక్కలు పొయ్యిండ్రు

లోకులు కాకులుగదా...ఎవరో వొకరు ఉత్తగనన్నా ఎచ్చిడికి అంటనేవుంటరు. ముత్తక్కకేమోతలతినినంతవనిఅయ్యింది "మొగరు వోయినంక ఆడది బతికేకంటె కండ్లు మూసేనేమంచిది" అనుకున్నది. ఆరోజు పొద్దుంధాక బిడ్డనెత్తుకొని పూకే ఏడ్సుకుంది. ఈరోజు దాటితె ఇక్కడుం డేది లేదనుకుంది. కన్నీళ్లెన్నికారినవో ఆకొంగుకే ఎరుక లచ్చి తలిమొగం మిటమిట నూసినూసి ఏడ్సుతుంటే ముత్తక్క దుఃఖమావుకోలేక పొయ్యింది. పొద్దుమూకింది. పక్కింటిఅమ్మ వచ్చి దన్నము పెట్టిపోతే బిడ్డకింత పెట్టింది. లచ్చి రొంటుఱుక్కలు పెటుకుందోలేదో బాంతికయ్యింది. ఎతుకోని ఎట్లో తినిపిం చింది మిగిలింది తినబుద్ధికాక అటేవుంచి తొడమీద లచ్చిని పండపెట్టుకుంది, బాన కాలం కాబట్టి ఎప్పుడు పట్టిందో బాన పోటుకు పెట్టిందాక ముత్తక్కకు తెలువ లేదు. ఇంతక్కువ తక్కువ అర్ధరాత్రి అయ్యింది. బిడ్డను సాపల పడేసేంది ఎందుకో పాపం...ని దమబ్బుల లచ్చి కెవ్వున ఏడ్చితే తోకొట్టి మళ్ళ నిద్దర పటంగనే మెలెగ తడకతలువతీసి దగ్గ రేసి తడ్సుకుంట పూరిముందలి సేదబాయి కాడ కొయ్యింది. మనను సెదరినంక సత్తా మనుకున్నదానికి బిడ్డెలు మతికుండదూ... గిడ్డెలు మతికుండరు. కండ్లు బిగ్గరమూసు కొని దుంకింది దుంకినప్పుడే దరిగుడ్డు కోని ఎక్కడతాకిందోకాని నీళ్ళ ఎర గయినయి కురిసికురిసి బాన తెల్లగుట మొగ్గింది. ముతక్క గుడిసెతలుపు గాలి బానకు కొట్టుకపోయ్యింది పట్టపగ లయ్యింది. ఎక్కంత సల్లగయ్యేటలకు లచ్చి లేసింది తెలారినంక నిప్పుకోసం పక్కింటికొయ్యే అలవాటు ముత్తక్క కున్నది అక్కడికక్కడహాసి లచ్చి అల్లిఅడుకొంది తర్వాత కన్నీళ్లపొలికి అప్పుడే సేదబాయిల పడ్డయి.

కవి పరిచయము:

తంగిడిగె శ్రీధరరావు

ఒలధి సారమును మహీరనమ్ముఁజెసి
కల్పశాలికలను దన కలమెనర్చి
జ్ఞాతమ్మును పత్రమ్ముగాగ ముదు
కాలములపాటు శారద కెల వ్రాయు
నెవ్వని యనంత గానములవ్వియగు ప్ర
కృష్టవర్ణ స్వరూప నిశేతనమ్ము

లారు: ప్రకృతి కావ్యమ్ము శృంగార మయము వ్యాసులెందరు జన్మించి ప్రకృతిని వర్ణించినను. అది నిత్య మాత్మమై వింతసొబగులతో విరాజిల్లునే గాని, ఏ మాత్రము పాతయనిపించదు. అనేక విధములుగా భూషణములొనర్చి నను నువర్ణగుణము మారదు. శృంగార మునకు కొత్త ప్రాణాలను భేదములేదు గదా! అటులనే ప్రకృతికావ్యమును కవు లెందఱు తనివితీర వర్ణించినను తరగని పెన్నిధివలె నలరారును

నత్యనివతంసులు శ్రీ తంగుడిగె శ్రీధరరావుగారు పెపద్యములో మనోహర మగు గంభీర భావము నిమిడించిరి. ఇట "శారద"యనుపేరు కవికొటికసరిపోవును ఎవ్వని యనంతగానములు? అనంతుడు ఆదిమధ్యాంతరహితుఁడగు ఆ పరాత్ప రుని గుణగణముల వర్ణనయే ప్రకృతి కావ్యము

అట్టి ప్రకృతి కావ్యమును మనస మొనర్చుకొనుచు నిరంతరము నిర్విరామ కృషితో శారదాదేవి నర్చించు నత్యని లోకములో కవితా తపస్సునొనర్చు కళా జీవులే నెందరో మరుగుబడిరి ఇంకెం దరో ప్రకృతిలో లయమొందిరి

వారికావ్యాలుబయించినవెన్ని? అదృశ్య మైనవెన్ని? అంతుదెలియదు ఇది కాల ప్రభావము. ప్రస్తుత కవ్యగ్రణి శ్రీ తంగు డిగె శ్రీధరరావుగారు నిజామాబాదుజిల్లా ఆర్మూరు తాలూకా వెల్పూరు గ్రామ నివా సులు, సద్బ్రాహ్మణ కులసంజాతులు. బ్రహ్మశ్రీ నరహరిశాస్త్రి శ్రీమతి గుండమ్మ యను పుణ్యదంపతులకు లేది 16 ఆగస్టు 1938నాడు జననమొందిరి.

వీరు విద్యార్థిదశనుండియే సాహిత్య వ్యాసంగాదులలో కృషినల్పిరి శ్రీ తిగుళ్ళ వేంకటేశ్వరశర్మగారి పోద్బలమునకవితా రంగమున ప్రవేశించి నిర్దుష్టమైన పద్య గద్య రచనలు నలిపిరి. విద్యాభ్యాసము హెచ్ ఎస్ సి. మరియు డిప్ ఒ ఎల్,అను పరీక్షలలో నుత్తీర్ణులైరి. మొదట నిజామా బాదులో శ్రీ రమణాదనంస్కృత పాఠశా లలో నుపాధ్యాయులుగా నుండిరి. తద నంతరము నిజామాబాదు సహకారశాఖలో ట్రైపిన్గాను. సూపర్ వైజర్‌గాను, క్లర్కు గానుద్యోగములు చేసిరి. అవియన్నియు తన యభిరుచుకు తగిన వృత్తులు కానం దున వానికి స్వస్తిజెప్పిరి.

వీ మ్మ ట నిజామాబాదు పంచాయితీ సమితి పాఠశాలలో కొంతకాలమున్న తర్వాత అఖిలభారత భగవద్గీతా ప్రచార మండలి అధ్యర్థమున నెలకొల్పబడిన "గీతా కాన్వెంటు పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులుగా నియమితులైరి అది ప్రస్తు తము "గీతా కాన్వెంటు ఉన్నత పాఠశా లగా మారినది.

గీతా ప్రచార మండలికి గవర్నింగు కౌన్సిల్ మెంబరుగాను. పర్మినెంటు పేనెజింగు కమిటీ సభ్యునిగాను, ఈ మండలి పక్షమున ప్రచురింపబడుచు భీమునిపట్నంనుండి వెలువడు "పార్థ సారథి" యను మాసపత్రికకు సంపాదక వరసభ్యులగాను, పూర్వము నిజామాబాదుజిల్లా తలగు రచయితల సంఘమునకు సంయుక్త కార్యదర్శిగా నుండిరి. స్థానిక మురళీకృష్ణ కళా నిలయము పాఠకసంసత్కు సభ్యులగాను, నిజామాబాదు తాలూకా శాఖ రాష్ట్రోపా ధ్యాయ సంఘమునకు ప్రధాన కార్య దర్శిగా కూడ పనిచేసిరి ఇవిధముగా ననేక సాహిత్య సాంస్కృతిక సంస్థలతో నన్నిహిత సంబంధము కలిగి సర్వకాల సర్వావస్థలయందు నుత్సాహముతో కార్య కర్తగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నుండి వివిధ ప్రక్రియలలో సాహిత్యరంగమున

మామిండ్ల రామగౌడు

స్థానము సంపాదించుకొని కళామతల్లి నారాధించుచున్న ధన్యజీవులు.

ప్రముఖ సాహిత్యవేత్త కవి పండి తుడు గీతా ప్రచారమండలి ప్రధానకార్య దర్శి "గీతాలంకార్" విద్వాన్ శ్రీ టి నరసింహాముగారు వీరికగ్రజులు. అన్న గారి అడుగు జాడలలో చరించుచు నైహికా ముష్మిక సాధనమగు భక్తిమార్గ మునలై భగవద్గీతాధ్యయనతత్పరులై తత్సంబంధమగు ననేక రచనలు వెల యించిరి.

నాటకముల రచించడమేకాక పముఖ పాత్రలను ధరించి ప్రేక్షకుల మన్ననల పడసిరి విద్యాబోధనమునందు అనుక్త సిద్ధులు, బాలకవులుగా వీరి విద్యార్థులు సిద్ధమగుచున్నారు. తెలుగు. హిందీ సం స్కృతము; ఆంగ్లము ఇత్యాది భాషలలో సముచిత పాండిత్యమును సంపాదించు కొనిరి. చిత్రలేఖనమునందుగూడ ప్రవే శము కలదు

కావ్య నిర్మాణము, ముద్రణము, విక్ర యము. అనుమూడు అవస్థలలో నేటి నతమతమగుచున్నారు వీరు పెక్కుకవులు కావ్య నాటకనాటికలు, నవలలు,మున్నగు నవి వ్రాసినప్పటికి "సుధాగీత" అను పొత్రము ప్రచురింపబడినది. వీరి గంధా వళి:-1 సుధాగీత (దండక రాజము) 2, గీతావల్లరి (పద్యకావ్యము) 3, ఒండకా వ్యనంపుటి (శ్రీధరకృతులు) 4, పల్లెసొ బగు (గేయాలు)5,ద్విపదగీత (స్వేచ్ఛాను కృతి) 6, శ్రీరామచంద్రప్రభో(శతకము) 7, అర్జున శృంగారంగము (పౌరాణిక నాటకము) 8, ఎండమావులు (సాంఘిక నాటకము) 9, విప్లవ శంఖము (నాటిక) 10, ఆటు ఏకపాత్రలు 11. విద్యా విధా నము-గీత (హిందీ అనువాదము) మొద లగునవి

వీరి రచనలలో పెక్కు దైవభక్తి ప్రభోధితములు, భగవద్గీతా ప్రచారసాధ నములు. జాగృతి, మేధావి, పార్థసారథి, మున్నగుపత్రికలలో వీరి రచనలు ప్రచు రింపబడినవి.

బాలబాలికలకు సాంస్కృతి కార్యక్ర మములందు శిక్షణమొనగుట వీరికత్యంతా భిరుచి

మచ్చునకు వీరి రచనల పరిచయాదండి "సుధాగీత" నుండి.

"శ్రీమత్కృపాంభోధియైనట్టి శ్రీ శారదాదేవి

యాజ్ఞానుసారంబుగానాదునుత్సాహమేపార నారాధ్యదైవంబు శ్రీ నింబశైలాధినాథున్ మహా

విష్ణుతత్వున్ నృసింహావతారున్ షనోబ్ద మ్మునన్నిల్పి శ్రీ విమ్మరాజున్ భవానీ తనూ

జున్ యథాగౌరవంబాత్మలో గొల్చి...:

...అనుచునివ్విధముగా సాగినదీ దండక రాజము ఫీమ్‌గల్ (వేముగళ్లు)లో వెలసిన శ్రీ నింబగిరి లక్ష్మీనరసింహస్వామి వీరికి నిలువేల్పు.

ఈ జోలపాట గనుడు

జో! గీత! జో! గీత! జో! అమరగీతా!
సత్యవాక్యోపేత! సమతా సమేతా!!
జోజో!!

నీ తండ్రి వ్యాసుండు నిగమాంత వేది
నీ తల్లి భారతి నీరేజ నేత్రి
దేవ దేవుడు నిన్ను దీవించనేడు
వేద గానంబులు వినిపించినాడు
!!జోజో!!

ఇటుల వివిధ రీతులలో గీతామాతను సేవించుచున్నారు

శ్రీ రామచంద్ర ప్రభో శతకమునుండి

రక్షోరాట్చిర ఖండన స్థిరాయశోభ్రా జిష్ణువైనాడు నీ
పక్షిణ క్రియరక్షఁ జేసితి మనుష్యానీక
మదే! త్వద
ధ్యక్షక్షిత్యరిషట్కరాక్షనుల సంహా
రంబునేడెంచి నీ
ప్రేక్షణ మాయెదనుంచు మయ్యవరదా!
శ్రీరామచంద్ర ప్రభో!

కవి సమ్మేళనములందు బఠించుటకై ఆయా సందర్భములను పురస్కరించు కొని లిఖించు పద్యావళినెవ్వరు నత్యని త్యమనఁజాలరు కొందరు వచనములలో వ్రాసినవాడుగూడ శీర్షికలపేరు మార్చి వివిధ సభలలో గానము జేయుదురు అవి యన్నియుకావ్యశోభలగావునుమా! అంద కే మనకవివరేణ్యులుగూడ ఆశావమునే. స్ఫురింపజేయుచు నీ పద్యమల్లిరి

కవి సమ్మేళనమందు పాల్గొనుటకై గావించు పద్యావళుల్

పవలున్ రాత్రులు సేయు కష్టఫలమో
భావింపనెంతేని నం
భవమెటొనొక కావ్యసృష్టి యిల నీవై
భక్తిలేకుండులో
శివమెంతంగదవయ్య నాయెడకడున్
శ్రీరామచంద్ర ప్రభో!

శ్రీ శశాంకగారు అఖిలభారత తెలుగు గురచయితలమహాభల అఖిదవసావనీర్‌లో "కొంతమంది విద్యార్థికవులు" అనుశ్యాన మును వ్రాయుచు

"పద్యం వ్రాయడానికి (వరా:- వీరి దృష్టిలో వచనమే పద్యము) భావకోనం

(మిగతా 8 వ పేజీలో)



dCR/CS/1 tel

క్రొత్త ఫిల్టర్ల కమ్మని రుచి నానందిస్తున్నారా?


ఫిల్టరు సిగరెట్లలో కనివిని ఎరుగని కమ్మని రుచి వజీర్ ఫిల్టర్స్‌లో కనిపిస్తుంది. ప్రత్యేకముగా పైరు చేయబడి, నైపుణ్యముతో ఏర్పి కూర్చబడిన విశిష్టమైన పొగాకుల కమ్మదనం మీకవి లభింప జేస్తాయి. ధారాళముగా పొగ వస్తుంది. ధూమపానము వలన మీకు సంతృప్తి చేకూరుతుంది.
ఫిల్టరు సిగరెట్ల అభిమానులలో చేరండి
వజీర్ ఫిల్టర్స్
ఫిల్టరు సిగరెట్లలో కనివిని ఎరుగని కమ్మనిరుచి
VIS/VF-2 TEL